## మతిస్థిమితం లేని వ్యక్తిపై దాడి



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** మతిస్థిమితం లేని వ్యక్తిపై కొందరు యువకులు దాడి చేసి గాయపరిచిన సంఘటన శుక్రవారం రాత్రి కురబలకోట మండలంలో జరిగింది. ఘటనపై ముదివేడు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రామిగానిపల్లెకు చెందిన రామ్మూర్తి (48) కి మతిస్థిమితం సరిగా లేదు. వీధిలో నిలబడి కనిపించిన వారిని దూషిస్తున్నాడని అదే గ్రామానికి చెందిన కొందరు యువకులు రామ్మూర్తిని ఊరి చివరికి లాక్కెళ్లి విచక్షణారహితంగా దాడి చేసి కొట్టి తీవ్రంగా గాయపరిచారు. బాధితున్ని కుటుంబీకులు చికిత్సల నిమిత్తం మదనపల్లెకు తరలించి వైద్యం అందించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో జ్యూస్ ఫ్యాక్టరీ ఉద్యోగికి తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** రోడ్డు ప్రమాదంలో జ్యూస్ ఫ్యాక్టరీ ఉద్యోగి తీవ్రంగా గాయపడినట్లు శనివారం మదనపల్లె తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపారు. పట్టణంలోని కమ్మగడ్డ వీధికి చెందిన నాగేంద్రప్రసాద్ పుంగనూరు రోడ్డు జూస్ ఫ్యాక్టరీలో పనిచేస్తాడు. రోజు మాదిరిగానే విధులకు వెళ్లిన నాగేంద్రప్రసాద్ చీకటి పడే వరకు ఫ్యాక్టరీలో పనిచేశాడు. విధులు ముగించుకుని శుక్రవారం రాత్రి ఇంటికి వచ్చేందుకు ఫ్యాక్టరీ వద్ద రోడ్డు పక్కన బస్సు కోసం నిలబడి ఉండగా ఓ స్కూటరిస్టు వేగంగా వచ్చి ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని వెంటనే స్థానికులు మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి, చికిత్సలు అందించారని తెలిపారు. దీంతో అతనికి ప్రాణపాయం తప్పి కోలుకుంటున్నాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## యువకుడు మృతి



**సిద్దవటం - సూర్యవాస్తవం:** సిద్ధవటం మండలంలోని జెఎంజె కళాశాలకు సమీపంలో ఉన్న కోతుల మోరీ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజంపేట మండలం ఇసుకపల్లి గ్రామానికి చెందిన గడిబోయిన ప్రవీణ్ (19) అక్కడికక్కడే మృతి చెందగా, కొండూరు రోహిత్ కుమార్ రాజుకు (19) తీవ్ర గాయాలతో కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పెట్రోలింగ్ పోలీసుల సమాచారం మేరకు వివరాలిలావున్నాయి. పులివెందుల డిపోకు చెందిన బస్సు తిరుపతి నుంచి కడపకు ప్రయాణించింది. కడప నుంచి గడిబోయిన ప్రవీణ్, కొండూరు రోహిత్ కుమార్ రాజు లు బైక్ లో రాజంపేటకు ప్రయాణించారు. బైక్ లో ప్రయాణిస్తూ ముందు వెళుతున్న కారును తప్పించబోయి ఢీకొట్టారు. దీంతో ప్రవీణ్ ఎదురుగా వస్తున్న బస్సు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. రోహిత్ కుమార్ రాజు కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ అతన్ని వైద్య కోసం 108 వాహనంలో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రోహిత్ కుమార్ రాజు మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న సిద్దవటం ఎస్ఐ చిరంజీవి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## పెయింటర్‌పై బీరు బాటిళ్లతో దాడి



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** మాట్లాడే పని ఉందని తీసుకెళ్లి పెయింటర్ పై బీరు బాటిళ్లతో ప్రత్యర్థులు దాడి చేసిన సంఘటన శుక్రవారం రాత్రి పుంగనూరు మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించి సిఐ శ్రీనివాసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పుంగనూరు ధోబి కాలనీలో కాపురం ఉంటున్న శ్రీనివాసులు కొడుకు పెయింట్ పని చేసే జె.శివ (26)కు స్థానికంగా ఉన్న కొందరి యువకులతో పాత కక్షలు ఉన్నాయి. ఈ క్రమంలో కొందరు యువకులు మాట్లాడే పని ఉందని పుంగునూరు సమీపంలోని మేలుపట్లకు తీసుకెళ్లి అక్కడ ఓ నిర్మానుష్య ప్రదేశంలో బీరు బాటిల్లతో మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. స్థానికులు గమనించి బాధితుడిని 108లో మదనపల్లెకి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో, ప్రాణాపాయం తప్పి చికిత్స పొందుతున్నాడు. కేసు దర్యాప్తులో ఉందని సీఐ తెలిపారు.

## ట్రాక్టర్ ఢీకొని దంపతులకు తీవ్ర గాయాలు



**పలమనేరు - సూర్య వాస్తవం:** ట్రాక్టర్ డీ కొని దంపతులు తీవ్రంగా గాయపడినట్లు వాల్మీకిపురం ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. పలమనేరు మండలం, పత్తికొండకు చెందిన దంపతులు హరీష్(30), రేవతి(26) బైక్ లో వాల్మీకిపురంలోని చింతపర్తిలోని అత్తగారి ఇంట్లో ఆదివారం జరగ నున్న నోముల పండుగ కోసం శనివారం పత్తికొండలో బయలు దేరారు. స్కూటర్ వాల్మీకిపురం మండలం, చింతపర్తి-నిమ్మనపల్లె రోడ్డులోని నల్లగుండ్లపల్లె వద్దకు రాగానే ట్రాక్టర్ ఢీకొందని తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ, స్థానికులు చికిత్సల నిమిత్తం హుటాహుటిన 108 వాహనములో మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వారికి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటున్నారు. ఘటనపై ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గుంతల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

**- ఇంచార్జీ కలెక్టర్ అదితి సింగ్**



**కడప - సూర్య వాస్తవం ప్రతినిధి:** గుంతల రహిత రోడ్ల కార్యక్రమంలో రోడ్ల మరమ్మతుల పనులు ప్రారంభం జిల్లా వ్యాప్తంగా గోతులు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టి గుంతల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. స్థానిక వై జంక్షన్ కూడలి వద్ద మిషన్ పాట్‌హోల్ ఫ్రీ ఏపీ కార్యక్రమం (గుంతల రహిత రోడ్ల) లో భాగంగా కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితిసింగ్, అధికారులతో కలిసి కడప నియోజకవర్గంలో ఎన్ హెచ్ 18 కడప రేణిగుంట ను కలిపే రహదారి (సుబ్బిరెడ్డి కాలేజీ) దగ్గర ప్యాచ్ వర్క్ పనుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ రాష్ట్ర రహదారుల మరమ్మతులు, పునర్నిర్మాణం కోసం రూ.290.40 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాకు 15.90 కోట్లు నియోజకవర్గాల వారిగా మంజూరు చేయడం జరిగిందన్నారు. కడపలో మూడు పనులకు రూ 14.70 లక్షలు, రాజంపేటలో మూడు పనులకు రూ 47.95 లక్షలు, కమలాపురంలో 15 పనులకు రూ 119.05 లక్షలు, బద్వేలులో 13 పనులకు రూ 60.26 లక్షలు, ప్రొద్దుటూరులో 12 పనులకు రూ 133.05 లక్షలు, ప్రొద్దుటూరులో 9 పనులకు రూ 138.70 లక్షలు, జమ్మలమడుగులో 46 పనులకు రూ 1012.90 లక్షలు, పులివెందులలో తొమ్మిది పనులకు గాను రూ 70.20 లక్షలు, మొత్తం 110 పనులకు గాను 15.96 కోట్ల రూపాయలను రోడ్ల మరమ్మత్తుల కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో రాష్ట్ర రహదారులు పనులు ఆరు కాగా, జిల్లా రహదారులు 86 మొత్తం 92 రహదారులకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.వచ్చే ఏడాది జనవరి 15 నాటికి జిల్లాల్లోని అన్ని రహదారులను గుంతల రహిత రోడ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ప్రాధాన్యత క్రమంలో ఆయా రోడ్లకు సంబంధించిన పనులను పూర్తి చేస్తామన్నారు.రోడ్ల మరమ్మతులు పూర్తైన తర్వాత సంబంధిత అధికారులు వాటిని పరిశీలించాలని అన్నారు. నిరంతరం అధికారులు పర్యవేక్షణ కొనసాగేలా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్?ను దృష్టిలో ఉంచుకుని రహదారుల నిర్మాణంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రోడ్ల మరమ్మతుల విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ సి జి.చంద్రశేఖర్, ఈ.ఈ నాగేశ్వర్ రెడ్డి, డిఇలు ఏఈలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో అంతర్రాష్ట్ర ముద్దాయిలు అరెస్ట్



**అన్నమయ్య - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, రాజంపేట డిఎస్పీ ఎన్.సుధాకర్ అద్యర్యంలో, కోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వెంకటశ్వర్లు, కోడూరు అర్బన్ ఇన్స్పెక్టర్ హేమసుందర్ రావు, రాజంపేట రూరల్ ఇన్స్పెక్టర్ .బి.వి రమణ, ఓబులవారిపల్లి తహసీల్దార్ శ్రీ.బి.శ్రీధర్ రావు, ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి, కోడూరు రూరల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు గంజాయి రవాణా గురించి రాబడిన సమాచారము పై, ఓబులవారిపల్లి మండలం, మంగంపేట, చెన్నకేశవగుడి సమీపంలో -716 రేడ్ లో వాహనాలు తనిఖీ" చేస్తూ ఉండగా, మంగళంపల్లి దారిగుండా నలుగురు వ్యక్తులు ఒక సుమో, ఒక కారు లో ముగ్గురు మగవారు, ఒక ఆడ వ్యక్తి, తిరుపతికి తరలిస్తున్న సుమారు 10 లక్షలు విలువ చేసే 50 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడమైనది. నలుగురు అంతరాష్ట్ర గంజాయి ముఠాను అరెస్ట్ చేయడమైనది.

అరెస్ట్ కాబడిన, స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు. 1. కల్లపల్లి నాగేంద్ర ఏ కీల, వయస్సు: 40 సంవత్సరాలు, తండ్రి. కృష్ణమూర్తి, రంగంపల్లి, పుల్లంపేట మండలం. (4 ఎర్రచందనం కేసులు, 4 గంజాయి కేసులు, 9662 సుమో,4 5992 కారు, 30 కేజీల గంజాయి స్వాధీనం) 2. కె. కుమారి, 38 సం‌లు. భర్త: అన్నామలై ఆచారి, గాంధీ నగర్, తిరుపతి. 3. బాపురాజన్ శ్రీని, 43 సం.లు, తండ్రి: బాపురాజన్, కేరళ రాష్ట్రం. 2 గంజాయి కేసులు, 10 కేజీల గంజాయి స్వాధీనం 4. షేక్ సలీం బాషా, 47 సం.లు, తండ్రి, షఫీ ఉల్ల కాకతోపు వీధి, పలమనేరు మండలం, చిత్తూరు జిల్లా. 6 గంజాయి కేసులు, 10 కేజీల గంజాయి స్వాధీనం. మొత్తం సుమారు 10 లక్షల విలువ చేసి సుమారు 50 కేజీల గంజాయి మరియు ఒక సుమో, ఒక కారు, స్వాధీనం చేసుకోవడమైనదని, వీరితో పాటు ఇంకొంతమంది ప్రమేయం ఉందని తెలిపారు. పై వారి మీద ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు. వీరిని కోర్ట్ లో హాజరు పరుస్తామని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ.. గంజాయి అమ్మినా, కొన్నా, దాచి ఉంచినా, అక్రమ రవాణా చేసినా, అందుకు ఏవిధంగా సహకరించినా అట్టివారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి, వారిపై హిస్టరీ షీట్లు తెరుస్తామని, పదే పదే ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై "పీడీ"యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ప్రజలెవరైనా, మీ దృష్టికి ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం వస్తే మాకు తెలియపరచండి. మీ వివరాలు గోప్యంగా ఉంచి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కేసులో మంచి ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు. పై వ్యక్తులను పట్టుకోవడంలో ఓబులవారిపల్లి ఎస్ఐ . మహేష్ నాయుడు క్రింద పడి చేతికి గాయాలు అయినట్లు, అయినా వెరవకుండా ముద్దాయిలను అరెస్ట్ చేసిన ఎస్ఐను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ.

# ఎఫ్‌పీవోలకు నాబార్డుతో శిక్షణ




**దువ్వూరు - సూర్య వాస్తవం:** కృషి విజ్ఞాన కేంద్రం, వనిపెంటలో నా బార్డ్ ద్వారా ఎఫ్ పిఓ రైతులకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిడిఎం నాబార్డ్ ఐఎస్ బి విజయవిహార్ ఆధ్వర్యంలో దువ్వూరు, పోరుమామిళ్ళ, కాశి నాయన, బి. కోడూరు (ఈపీసీ) కలసపాడు పిపిఓ సంఘాలను ఉద్దేశించి నాబార్డ్ ద్వారా ఎఫ్ పీఓలకు అందే సహాయ సహకారాలను తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ పి ఓ లు నిర్వహించే కార్యక్రమాల గురించి సమీక్షను నిర్వహించారు, ప్రీతి ఎఫ్ పి ఓ వారి మండలల్లో సర్వసభ్యం సమావేశాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఆదేశించారు. కెవికె వనిపెంట సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ కెవికె వారు నిర్వహించే కార్యక్రమాలని తెలియచేశారు.. మరియు రైతులకు కెవికె ద్వారా ఉపయోగపడే కార్యక్రమాల గురించి సవివరంగా తెలియచేశారు. వివిధ ఉపాధి తో కార్యక్రమాల గురించి మరియు కెవికె ద్వారా ఎఫ్ పి ఓలకు అందించే సహాయాల గురించి చర్చించారు. కె వి కె విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ శ్రీ విద్యారాణి మాట్లాడుతూ ఎస్ పిఓల విధి విధానాల గురించి, మార్కెటింగ్ ఏవిధంగా చేసుకోవాలి అనే వాటి పైన వివరించారు. ఆభ్యుదయ రైతు బి. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ పథకాల గురించి, కెవికె సేవలను రైతులు ఎఫ్ పిఓల ద్వారా సభ్యులందరూ ఉపయోగించుకోవాలని చెప్పారు. చివరగా ఆవినీతి నిర్మూలన వారోత్సవాలలో భాగంగా శాస్త్రవేత్తలు, సభ్యులు మరియు రైత్తులు ప్రతిజ్ఞను నిర్వహించారు. సుమారుగా ఇందులో 32 మంది సభ్యులు పాల్గొన్నారు.

# రహదారులకు మరమ్మతులు

**- ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** నియోజకవర్గంలోని రహదారులు మహర్దశను సంతరించుకోనున్నాయని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. మదనపల్లె మండలం, నాయనవారిపల్లె గ్రామంలో శనివారం రహదారి మరమ్మతు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెూల్ ఫ్రీ రహదారులే లక్ష్యంగా రూ. 826 కోట్ల నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న రహదారుల మరమ్మతు పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రహదారుల మరమ్మతుతో ప్రమాదాల నివారణకు చెక్ పెట్టడమే కాకుండా వాహనదారులకు ప్రయాణం సుఖమయం అవుతుందన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో రోడ్లు అధ్వాన స్థితికి చేరుకొన్నాయని, కనీసం మరమ్మతులు కూడా చేపట్టకుండా ప్రజల ప్రాణాలతో చెలగాట మాడారని విమర్శించారు. ముఖ్యమంత్రి పాలనలో అభివృద్ధితోపాటు సంక్షేమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వడిప్యూటీ ఇంజనీర్, పార్టీ నాయకులు మేస్త్రి మల్లికార్జున, ఆర్ఆర్ వీధి బాబా, మల్లికార్జున నాయుడు, సురేందర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# శివకేశవులకు ఎంతో ఇష్టమైనది కార్తీక మాసం





**దువ్వూరు - సూర్య వాస్తవం:** కార్తీక మాసం ప్రారంభం. దేవత మూర్తులైన శివ కేశవులకు అతి ముఖ్యమైన మాసం కార్తీకమాసం. కార్తీక మాసంలో పొరపాటున కూడా చేయని పనులు కొన్ని ఉన్నాయి. అవి ఏమిటో ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.న కార్తీక నమో మాస ,న దేవం కేశవాత్వరం ,నచవేద సమం శాస్త్రం,న తీర్థం గంగా యాస్థమమ్, అని కార్తీక మాసం గురించి స్కంద పురాణంలో పేర్కొన్నారు. అంటే కార్తీక మాసానికి సమానమైన మాసం లేదు. విష్ణుమూర్తికి సమానమైన దేవుడు లేడు. వేదాలతో సమానమైన శాస్త్రం లేదు. గంగతో సమానమైన తీర్థం ఈ లోకంలోనే లేదని అంటారు. శివ కేశవులు ఇద్దరికీ అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం. రెండవ తేదీన శనివారం కార్తీక మాసం ప్రారంభం అయింది. శివ భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ మాసంలో పరమేశ్వరుని ఆరాధిస్తారు. నిత్యం దీపారాధన చేస్తూ శివుడిని ప్రార్థిస్తారు. కార్తీక మాసంలో ఏ ఇంటిలో చూసినా ధూప దీపాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని కనిపిస్తుంది. తెల్లవారుజామున నిద్ర లేవడం చన్నీటి స్నానం ఆచరించడం ఈ మాసంలో ప్రత్యేకంగా ఆచరించడం ఒక సాంప్రదాయం. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం శివాలయాలకు వెళ్లి దీపాలు వెలిగించడం వంటి ఆచారాలను పాటించడం వల్ల జన్మజన్మల పాపాల నుంచి ప్రక్షాళన కలుగుతుందని భక్తుల విశ్వాసం. నేటి నుంచి కార్తీక మాసం ప్రారంభం కాబోతున్నందున ఈ మాసంలో ఎలాంటి పనులు చేయాలో, చేయకూడదో తెలుసుకుందామని భక్తులు అంటున్నారు. పండితులు సూచించిన ప్రకారం ముఖ్యంగా ఆరు పనులు పొరపాటున కూడా చేయకూడదని చెబుతున్నారు.శివుడికి ఎంతో ఇష్టమైన మాసం కార్తీక మాసం అని, పొరపాటున కూడా వెల్లుల్లి, ఉల్లి వంటి పదార్థాలను తీసుకోకూడదు. ముఖ్యంగా మాంసాహారం అసలు ముట్టరాదు. నియమ నిష్ఠలతో పూజలు చేయాలి. ఇంట్లో ఎవరైనా కార్తీక మాసం పూజలు చేస్తుంటే బయటికి వెళ్లి తిని రావడం వంటి పనులు చేయకూడదు. కుటుంబం మొత్తం ఈ నెల రోజులు సాత్విక ఆహారం మాత్రమే తీసుకోవాలి. తామసిక ఆహారాన్ని దూరం పెట్టాలి. మాంసాహారం తో పాటు మద్యం కూడా సేవించరాదు.దేవుడి మీద భారం వేసి నియమాలు అనుసరించాలి. అలాగే ప్రదోషకాలంలో నిద్రపోరాదు. సాధారణంగా ఇంట్లో ఎవరైనా సాయంత్రం వేళలో నిద్రపోతుంటే పెద్దలు నిద్రపోకూడదని వారిస్తారు. మరి ముఖ్యంగా కార్తీకమాసంలో సాయంత్రం పూట నిద్రపోకుండా శివార్చన చేయడం ఉత్తమం అని పండితులు తెలుపుతున్నారు. భార్యాభర్తలు దూరంగా ఉండాలి. మరి ముఖ్యంగా కటిక నేల మీద పనుకోవడం అలవాటు చేసుకోవాలి. ఎక్కువ సమయం శివుడిని ఆరాధిస్తూ ఉండాలి. అలాగే ఆదివారం రోజున కొబ్బరి, ఉసిరికాయలు తినకూడదు. సాధారణంగా కార్తీక మాసంలో ఉసిరిదీపం వెలిగించడంచాలా ఉత్తమం, కానీ ఆదివారం మాత్రం ఉసిరికాయ, కొబ్బరికాయ తినకూడదని పండితులు సూచిస్తున్నారు. దీప దానం ముఖ్యం, కార్తీక మాసంలో చేయవలసిన మొట్టమొదటి పనుల్లో ఉండేది దీపదానం. ఈ కార్తీకమాసంలో దీపదానం చేయడం వల్ల నరక లోక ప్రాప్తి నుంచి విముక్తి కలుగుతుంది. అలాగే తులసి చెట్టు దగ్గర ఉదయం, సాయంత్రం ప్రతిరోజు దీపం వెలిగించాలి. ఈ కార్తీకమాసంలో చేసే దీపారాధనకు విశేషమైన ప్రాముఖ్యత ఉంటుంది. ఎవరైనా తెలిసి తెలియక చేసిన పాపాలు దీప దానం చేయడం, దీపం వెలిగించడం వల్ల తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ కార్తీకమాసంలో దువ్వూరు మండలంలోని అన్ని శివాలయాలలో ప్రతిరోజు భక్తులు తరలివెళ్లి శివుని దర్శించుకుని దీపారాధనలు చేస్తారు. మండల పరిధిలోని చింతకుంట, గుడిపాడు, గొల్లపల్లె, నీలాపురం గ్రామ సమీపంలో వెలసియున్న కొండ్రాయిస్వామి, పాత దువ్వూరులోని భీమలింగేశ్వర స్వామి, పుల్లారెడ్డిపేట, గోపులాపురం క్రాస్ రోడ్డు వద్ద ఈశ్వర స్వామి గుడి నందు, కానగూడూరు, ఇడమడక, నల్లమల్ల కొండల్లోని మల్లె గుండేశ్వరుడు తదితర గ్రామాలలో వెలిసిన శివాలయాలకు భక్తులు వెళ్లి పూజ చేస్తారు. అలాగే కార్తీక మాసంలో అయ్యప్ప భక్తులు, శివ భక్తులు మాలలు ధరించి పూజలు ఘనంగా నిర్వహిస్తారు. అలాగే కార్తీక సోమవారం మండలంలో భక్తులు పెండ్లిమర్రి మండలంలోని పొలతల మల్లేశ్వర స్వామి, లంకమల, మహానంది, శ్రీశైలం, కన్యతీర్థం యాగంటి ,ఓంకారం వంటి శివ క్షేత్రాలకు తరలి వెళ్తారు. ఏది ఏమైనా మండలంలో కార్తీకమాసం భక్తులు ఘనంగా నిర్వహిస్తారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి





**మైదుకూరు - సూర్య వాస్తవం:** మైదుకూరు లోని శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తెలుగు లెక్చరర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ మాట్లాడుతూ ఉక్కుమనిషి గుజరాత్ యోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సేవలు మరువలేనివని ఆయనకు స్మరణగా స్టాచ్యూ ఆఫ్ యూనిటీ అనేది 182 మీటర్ల (597 అడుగులు) ఎత్తుతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనవిగ్రహం ,భారతదేశంలోని గుజరాత్ రాష్ట్రంలోని కెవాడియా సమీపంలో ఉంది. అని అక్కడ వాటిని సందర్శించడం జరిగిందని విగ్రహంలో మూడంతస్తుల లిఫ్ట్ ద్వారా గ్రంధాలయ సౌకర్యం కనులు విందుగా ఎన్నో వస్తువులు ఉన్నాయని విగ్రహం చుట్టూ తిరగడానికి విహారయాత్ర ప్లేస్ గా హెలికాప్టర్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని ఇది భారత రాజనీతిజ్ఞుడు మరియు స్వాతంత్ర్య కార్యకర్త వల్లభ్‌భాయ్ పటేల్ (1875–1950), స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి ఉప ప్రధాన మంత్రి మరియు హోం మంత్రి మరియు మహాత్మా గాంధీకి అనుచరుడు. భారతదేశ రాజకీయ ఏకీకరణలో ముఖ్యమైన పాత్ర పోషించినందుకు పటేల్‌కు ఎంతో గౌరవం ఉంది. ఈ విగ్రహం గుజరాత్‌లోని కేవడియా కాలనీలో నర్మదా నదిపై వడోదర నగరానికి ఆగ్నేయంగా 100 కిలోమీటర్లు (62 మైళ్ళు) దూరంలో సర్దార్ సరోవర్ ఆనకట్టకు ఎదురుగా ఉంది. శ్రీ వల్లభభాయ్ పటేల్ జయంతి భారతదేశపు ఉక్కుమనిషి గా పేరు పొందిన శ్రీ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 2014 నుండి ప్రతి సంవత్సరం అక్టోబరు 31న "రాష్ట్రీయ ఏక్తా దివస్" లేదా "జాతీయ ఐక్యతా దినోత్సవం"ను జరుపుకుంటున్నాము. భారత స్వాతంత్ర్య పోరాటంలోను, స్వతంత్ర భారతదేశమును ఏకం చేయుటలోను వల్లభాయ్ పటేల్ కృషిని స్మరిస్తూ ఈ జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకుంటాము. స్వతంత్ర భారతాన్ని తీర్చిదిద్దిన రూపశిల్పి 562 సంస్థానాల విలీనంతో విశాల భారతావని ఆవిష్కరించి రాజకీయ దూరందరుడు స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని హోం మంత్రి సమాచార ప్రసార శాఖ మంత్రి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్,భాయ్ లడ్బా, ఝువేర్‌భాయ్ దంపతులకు 1875, అక్టోబరు 31న గుజరాత్ లోనినాడియార్‌లో జన్మించారు. ఇతను ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుంది. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్, వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నాడు. బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం చేయడమే కాకుండా తాను దేశప్రజల దృష్టిని ఆకర్షించాడు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడు. 1931 లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించాడు. భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించాడు. రాజ్యాంగ రచనలో అతి ముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించాడు.స్వాతంత్ర్యానంతరం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రి మండలిలో హోంశాఖ మంత్రి గానూ, భారత ఉప ప్రధాన మంత్రి గానూ బాధ్యతలను నిర్వహించాడు. దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశాడు. నెహ్రూ మంత్రిమండలిలో ఉన్ననూ అనేక విషయాలలో నెహ్రూతో విభేదించాడు. నెహ్రూశాంతి కాముకతను కాదని అనేక పర్యాయాలు బలప్రయోగం చేపట్టి సఫలుడైనాడు. కేవలం 40 మాసాలు మాత్రమే పదవిలో ఉన్ననూ అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతితో పరిష్కరించి 1950 డిసెంబరు 15న మరణించాడు. మరణించిన 4 దశాబ్దాల అనంతరం 1991లో భారతప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చింది. అని తెలిపారు.

# జాతీయ ఉర్దూ సెమినార్‌కు భారీ విరాళం




**కడప - సూర్య వాస్తవం ప్రతినిధి:** అంజుమన్ తరఖీ ఉర్దూ ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిది పది తేదీలలో నిర్వహించనున్న జాతీయ ఉర్దూ సెమినార్ కు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు లక్ష రూపాయల విరాళాన్ని రాష్ట్ర న్యాయ మరియు చట్టం, మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు ఎన్ ఎండి ఫారూఖ్ చేతుల మీదుగా అంజుమన్ తరఖీ ఉర్దూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్తార్ ఫైజి, సయ్యద్ హిదాయతుల్లా లకు అందజేశారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ఉర్దూ మాధ్యమాన్ని పటిష్ట పరచాలని కోరారు. అలాగే ఈ సంస్థలలోని అన్ని ఖాళీలను భర్తీ చేసి మైనారిటీ విద్యార్థులు మరియు నిరుద్యోగుల జీవితాలలో వెలుగు ను నింపాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, చట్టం, మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు ఎన్ ఎండి ఫారూఖ్ అమీర్ బాబుకు ఘనంగా సత్కరించి అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేస్తామని , ఉర్దూ పాఠశాలలకు కళాశాలలకు మహర్దశ తీసుకొస్తామని ఉర్దూ స్పెషల్ డిఎస్సి కూడా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అంజుమన్ తరఖీ ఉర్దూ కౌన్సిల్ ఆధ్వర్యంలో మంత్రి ఫరూక్ గారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంజుమన్ తరఖీ ఉర్దూ అధ్యక్షులు డాక్టర్ సత్తార్ సాహిర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అష్రఫ్ అలీ ఖాన్, నజీర్ అహ్మద్, జీలాని బాషా, సయ్యద్ సలావుద్దీన్, మఖ్బూల్ అహ్మద్, సిరాజుద్దీన్ బుఖారి, రఫీఖ్ ఖాన్, ఎజ్దాని, ఖాజా పీర్ ఖాన్, సర్దార్, నాసర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు రానున్న ఇన్చార్జ్ మంత్రి



**కడప జిల్లా - సూర్య వాస్తవం:** కడప జిల్లాకు రానున్న ఇన్ఛార్జ్ మంత్రి సవిత. ఈ నెల 5 న జిల్లాకు ఇన్ఛార్జ్ మంత్రి హోదాలో మొదటిసారి ఆమె జిల్లాలో పర్యటించన కడప కలెక్టరేట్లో జరిగే జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశానికి మంత్రి హాజరు. జిల్లాకు రానున్న మంత్రి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ఛార్జులతో భేటీ. జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించనున్నట్లు ఇంచార్జీ మంత్రి.

# దీపం పథకం ప్రారంభం



**కడప - సూర్య వాస్తవం ప్రతినిధి:** కమలాపురం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న భారత్ గ్యాస్ కార్యాలయం వద్ద దీపం 2.0 పథకానీ ఆర్డీవో తో కలిసి ప్రారంభించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం. నాలుగు నెలలకు ఒకసారి ఉచిత సిలిండర్లు బుక్ చేసుకోవాలి. ముందుగా డబ్బులు కట్టి బుకింగ్ చేసుకోవాలి. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటలకు వారి అకౌంట్లో డబ్బు జమ అవుతుంది. ఉచిత సిలిండర్ కు అర్హతలు ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్. ఉచిత సిలిండర్ తో పాటు డబ్బులు కట్టి సిలిండర్ బుక్ చేసుకోవచ్చు. ముందుగా డబ్బులు కట్టకుండా బుక్ చేసుకునే అవకాశం కల్పించడానికి ప్రభుత్వంతో మాట్లాడుతానన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పాల్గొన్న లబ్ధిదారులు ఆర్డిఓ తాసిల్దార్ ఎంపీడీవో రెవెన్యూ సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు.

# నైపుణ్య గణన మండల స్థాయి శిక్షణ

**- 18 నుంచి 59 ఏళ్ల వయసు వారి వివరాలు సేకరించాలి**

**- మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ**




**దువ్వూరు - సూర్య వాస్తవం:** మండల పరిధిలోని 18 నుంచి 59 సంవత్సరాల వయసు గల వారి వివరాలు సేకరించాలని మండల అభివృద్ధి అధికారి సి. రామకృష్ణ పేర్కొన్నారు. శనివారము స్థానిక ఎంపీడీఓ సభభవనంలో ఏర్పాటు చేసిన నైపుణ్య గణన మండల స్థాయి శిక్షణా కార్యక్రమం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతు సర్వే చేయాల్సిన పలు అంశాలపై సచివాలయ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు.నైపుణ్య గణన సర్వేలో 18 నుంచి 59 ఏళ్ల వయస్సు వారి వివరాలు సేకరించి.సర్వేలో ప్రధానంగా విద్యార్హతలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రస్తుతం ఉపాధి వివరాలు, నైపుణ్యాలు తదితరాలకు సంబంధించి 25 రకాల ప్రశ్నలకు సమాచారం సేకరించాలని తెలిపారు.సర్వేలో ఆయా వ్యక్తుల విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఉద్యోగ ఆసక్తి తదితర వివరాలు నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి హరికృష్ణ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గోసుల వీరారెడ్డి పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుదాం



**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రాన్ని గుంతల రహిత రాష్ట్రంగా నిర్మించాలనే సంకల్పంతో శనివారం చింతకొమ్మదిన్నెలోని కమ్మవారి పల్లెలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, కమలాపురం ఎమ్మెల్యే పుత్త నరసింహారెడ్డి గుంతల పూడిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో నడవాలని సంకల్పంతో ప్రతి గ్రామానికి ఉన్న రోడ్లలో ఏర్పడిన గుంతలనుపూజ కార్యక్రమాన్ని 15 లక్షల రూపాయలతో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టకోలి కృష్ణారెడ్డి, లహరి బ్రిక్స్ అధినేత శివ శంకర్ రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.


# వెన్నపూస వారి ముందస్తు కళ్యాణ వేడుకల్లో రెడ్యం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం, తిడుమల దిన్నేకు చెంది, ప్రస్తుతం కడప నగరంలోని రామాంజనేయనగర్(రామరాజు పల్లె) లో కాపురం ముండే నా బాల్యమిత్రుడు, ఎల్ఐసి ఏజెంట్ వెన్నపూస మల్లేశ్వర్ రెడ్డి ఏకైక పుత్రుడు చిఎయశ్వంత్ రెడ్డి కళ్యాణం ఆదివారం ప్రకాశం జిల్లా, గిద్దలూరు లోని శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ మండపంలో జరుగునున్నది. కానీ... సమయా భావంతో కళ్యాణానికి వెళ్లలేని పరిస్థితుల్లో వరుని స్వగృహం కడప నగరంలోని రామాంజనేయనగర్ లో శనివారం మధ్యాహ్నం వైసిపీ నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ప్రముఖ రచయిత, కవి, ఆచార్య మూల మల్లికార్జున రెడ్డిలు హాజరై కాబోయే వరుడు చి.యశ్వంత్ రెడ్డి తోపాటు వధువు కూడా కలకాలం చూడముచ్చటైన జంటగా ఉండాలని అక్షింతలు చల్లి ఆశీర్వాదాలు అందించారు.

# మరో అసత్య ప్రచారానికి టిడిపి తెర లేపింది

## - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మరో అసత్య ప్రచారానికి టిడిపి తెర లేపిందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక దొరసానిపల్లెలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల టిడిపి సోషల్ మీడియాలో గత 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తల్లి వై. ఎస్. విజయమ్మకు ప్రమాదవశాత్తు జరిగిన కారు ప్రమాదాన్ని జగన్ చేశారని ఆరోపించడం సరి కాదన్నారు. తాము ఈ విషయాన్ని ఖండించని పక్షంలో సోషల్ మీడియా నుండి ఎల్లో మీడియా చివరగా చంద్రబాబు పత్రిక సమావేశం వరకు వచ్చి ఇటీవల వారు చేసిన డైవర్షన్ పాలిటిక్స్ లా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తారని వివరించారు. షర్మిల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన సమయంలో ఆయన రక్షణ కల్పిస్తామని తెలిపారని, ఆమెకు తమ నాయకులు, జగన్ నుండి ఎటువంటి ప్రమాదం లేదని రాష్ట్రంలోని మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి గురించి ఆలోచించాలని సూచించారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## - ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** నవంబర్ 15,16 తేదీల్లో బద్వేల్ పట్టణంలో జరుగుతున్న కడప జిల్లా 10 వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆర్ఎస్ యు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు భావన జూనియర్ కళాశాలలో సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా నాయకులు కొండేటి హరిబాబు, వంశీకృష్ణ, కిరణ్, సంపత్ విద్యార్థులు పాల్గొన్నారు.


# నామా ఎరుకలయ్య స్వామి, కమాలక్షుమ్మ ఆరాధనా ఉత్సవాలు



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక గీతాశ్రమం వీధిలో వున్న ఎరుకలయ్య ఆశ్రమం నందు గురువారం నుంచి నామా ఏకరసానందగిరి స్వామి, కమాలక్షుమ్మ ఆరాధనా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా శనివారం ఎరుకలయ్య స్వామి, కమాలక్షుమ్మ మూలవిరాట్టు లకు నిత్య పూజలు, గీతా పారాయణం, అర్చన, కుంకుమార్చన, ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మోహిని భస్మాసుర నాటకం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు, స్థానిక ప్రజలు ఆరాధనోత్సవాలలో భాగస్వాములయ్యారు.

# అవినీతి నిర్మూలించడానికి ప్రతి పౌరుడు కృషి చేయాలి

## - వీఆర్డీఎస్ సురేంద్రారెడ్డి



**వీరబల్లి - సూర్య వాసవం:** అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక పౌరుడు కృషి చేయాలని పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్డికెఆర్ డిగ్రీ కళాశాలలో విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా నెహ్రూ యువ కేంద్రం మరియు విఆర్డిఎస్ సంస్థ సంయుక్తంగా అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతు అవినీతి రహిత సమాజాన్ని తయారు చేసుకునేందుకు దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మన జాతీయ జీవనంలో అన్ని విధాలుగా సమగ్రతకు పెద్ద పీట వేసేల సమాజంలోని అన్ని వర్గాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరమని తెలిపారు. దేశ అభివృద్ధిలో అవినీతి అతి పెద్ద అవరోధమని విజిలెన్స్ కమిషన్ భావిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగయ్య, వెంకట రమణ, శ్రీను, నాగార్జున, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## - రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి - సూర్య వాస్తవం:** సచివాలయ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గాలివీడు మండలం గరుగు పల్లెలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకూడదన్నారు. ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలపై సచివాలయాలకు వచ్చినప్పుడు వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి త్వరలో చర్యల చేపట్టడం జరుగుతుందన్నారు. సచివాలయ ఉద్యోగులకు ఎటువంటి సమస్యలున్న తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు.

# ప్రతిఒక్కరూ దర్శించాల్సిన క్షేత్రం రామేశ్వరం





**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** దక్షిణ కాశీగా పేరుగాంచి దర్శించిన ప్రతి ఒక్కరికి పాపాలను హరించి ముక్తిని ప్రసాదించే మహి మాన్విత క్షేత్రం ప్రొద్దుటూరులోని ముక్తి రామేశ్వరం అని, ప్రతి ఒక్క మానవుడు తన జీవిత కాలంలో ఒక్కసారైనా తప్పనిసరిగా దర్శించి తీరాల్సిన క్షేత్రం ఈ ముక్తి రామేశ్వరం అని పెద్దలు చెబుతుంటారు. ఇక్కడ వున్న శివలింగాన్ని సాక్షాత్తు ద్వాపర యుగంలో శ్రీరామచంద్రమూర్తి ప్రతిష్ఠించాడని లోకోక్తి. ప్రొద్దుటూరు ప్రజలు, పురాణాల నుండి ప్రాచు ర్యంలో వున్న కథనం ప్రకారం. ద్వాపర యుగంలో శ్రీరామ చంద్రుల వారు రావణాసురున్ని సంహరించి సీతాదేవిని తీసుకొని అయోధ్యకు బయలుదేరుతున్న సమయంలో ప్రొద్దుటూరులో కొద్ది సేపు బస చేశారని, ఆ సమయంలో సద్బ్రాహ్మ ణుడైన రావణాసురున్ని, శివభక్తుడిని చంపాననే బాధ ఆయనను కలచి వేయడంతో మునివర్యులను వేద పండితులను కలిసి తనకు మనశ్శా ంతి దక్కాలంటే, బ్రహ్మణ హత్యా దోషం తొలగిపోవాలంటే చేయాల్సిన కార్యాలు గురించి తెలియజేయాలని కోరగా.. రావణుడు పరమ శివభక్తుడు కావడంతో కైలాసం నుండి శివలిం గాన్ని తీసుకొని వచ్చి ప్రతిష్ఠించాలని ఆదేశించగా ఆయనను హనుమకు తెల్లవారుజాము లోపు శివలింగాన్ని తీసుకురమ్మని కోరాడని, కాగా మార్గమధ్యంలో జరిగిన ఆలస్యం వలన సమయానికి చేరుకోలేక పోవడంతో శ్రీరాముడు ప్రొద్దుటూరు లోని పరమ పావన నది పినాకినీ (పెన్నా) నది సమీపంలోని ఇసుకతో సైకత లింగాన్ని చేసి ప్రతిష్ఠించాడని పెద్దలు చెబుతుంటారు. శ్రీరామ చంద్రుల వారు ప్రతిష్ఠించిన శివ లింగం కావడంతో ఈ లింగానికి రామలింగేశ్వర స్వామి అని, రాముడు, శివుని పేర్లు కలుపుకొని ఈ క్షేత్రానికి రామేశ్వరం అని, శ్రీరామ చంద్రుడు, సీతా, లక్ష్మణ, హనుమ సమేతంగా నడియాడిన నేల కావ డంతో ఈ క్షేత్రాన్ని పరమ పావన క్షేత్రంగా అభివర్ణిస్తారు. శ్రీరామచంద్ర మూర్తిచే ప్రతిష్ఠించబడిన ఈ సైకత లింగాన్ని దర్శిస్తే సకల పాపాలు తొలిగి ముక్తి లభిస్తుందని పురాణాల ద్వారా, పెద్దల ద్వారా తెలుస్తోంది. రామలింగేశ్వరాలయంలో ప్రతి సంవత్సరం కార్తీక, మాఘ మాసాలలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించడంతో తలనీలాలు సమర్పించు కుంటుం టారు. ప్రత్యేకంగా స్వామి వారికి తిరుణాళలు కూడా నిర్వహించడం విశేషం. అంతేకాక ప్రతి సోమవారం కూడా స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు అభిషేకాలు, అలంకారాలు నిర్వహిస్తారు. **కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు:** కాగా ప్రొద్దుటూరులోని ముక్తి రామే శ్వరాలయంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో స్వామి వారికి కార్తీక మాసంలో నాలుగు సోమవారాల పాటూ స్వామి వారికి ప్రత్యేక జల, క్షీర, పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకం, బిల్వాభిషేకం, మారేడు దళాలతో ప్రత్యేక పూజలు, పూల అలంకారాలు తదితర పూజలను నిర్వ హిస్తారు. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో స్వామి వారి భక్తాదులతో పాటూ పట్టణం, పరిసర ప్రాంతాలలోని ప్రజలు కూడా పాల్గొంటారు. ఇంతటి మహిమలు కలిగిన ఈ ప్రొద్దుటూరులోని రామ లింగేశ్వ రాలయాన్ని ప్రతి ఒక్కరు కనీసం ఒక్కసారైనా దర్శించి తీరాల్సిందే.

## కౌన్సిల్‌లో అవిశ్వాస తీర్మానం పెట్టాలంటే

# 4 సంవత్సరాల పదవీకాలం పూర్తవ్వాలని తెలియదా




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** కౌన్సిల్ లో అవిశ్వాస తీర్మానం పెట్టాలంటే 4 సంవత్సరాల పదవీ పూర్తవ్వలని తెలియదా అని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం స్థానిక దొరసానిపల్లెలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం పెడతారని పలు మీడియాలలో వస్తున్న కథనాలు సరి కాదన్నారు. చైర్మన్, వైస్ చైర్మెన్ పై అవిశ్వాస తీర్మానం పెడతారని, తాను, తన బావమరిది మౌనంగా ఉన్నామని కథనాలు అల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఐదుగురు కౌన్సిలర్లను తామే వద్దనుకున్నామని అన్నారు. ఎన్నికల తరువాత ఓటమి తరువాత 11 మంది కౌన్సిలర్లు బయటకు వెళ్లిపోయారని తెలిపారు. కౌన్సిల్ లో ఛైర్మెన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి నాలుగేళ్ళ వరకు అవకాశం లేదన్నారు. ప్రస్తుత కౌన్సిల్ 2025 మార్చి 19 వరకు కొనసాగుతుందని అన్నారు. బ్రి అవిశ్వానికి సింపుల్ మెజారిటీ ఉపయోగ పడదని అన్నారు. 29 మంది కౌన్సిలర్ల బలం ఉంటే ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ లో సాధ్యమవుతుందన్నారు. ఇప్పుడు వెళ్లిన 16 మంది కౌన్సిలర్ల తో పాటు మరో 10 మంది వెళితే అవిశ్వాసం కోరవచ్చని అన్నారు. అదే జరిగితే మేమే రాజీనామా చేస్తామని అన్నారు. వైసీపీని వీడిన కౌన్సిలర్ల ఎక్కడైనా తనను కానీ, తన పార్టీని ఏమైనా విమర్శించారా అని ప్రశ్నించారు. అధికార పార్టీ వల్ల మేలు జరుగుతుందని ఉద్దేశంతోనే వెళ్లారని ద్వేషంతో కాదని అన్నారు. పార్టీ నుంచి దూరం వెళ్ళడం మంచిదా చెడ్డదా అని వారి విచక్షణకే వదిలి వేస్తున్నానని అన్నారు. పార్టీ మారిన కౌన్సిలర్ల రాజకీయ భవిష్యత్ సమాప్తం అవుతుందనేదే తన బాధ అన్నారు. ఇపుడు వైసీపీలో ఉంటున్న 22 మంది కౌన్సిలర్ల, ఇద్దరు కో-ఆప్షన్ మెంబర్లును అభినందిస్తున్నానని అన్నారు. వీరు నిజమైన వైసిపి సైనికులు అని అన్నారు. ఇపుడున్న 22 మందికి తిరిగి కౌన్సిల్ టికెట్ ఖరారు చేస్తామని అన్నారు. పార్టీ వీడిన వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# పంట నష్టంపై రైతుల ఫైనల్ లిస్ట్ పై సామాజిక తనిఖీ



**సిద్దవటం - సూర్యవాస్తవం:** పంట నష్టముపై రైతుల ఫైనల్ లిస్ట్ పై సామాజిక తనిఖీ చేసినట్లు బద్వేలు వ్యవసాయ సంచాలకులు ఎం. నాగరాజ తెలిపారు. సిద్దవటం మండలంలోని వంతాటిపల్లి రైతు సేవా కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రకాల రిజిస్టరు లను పరిశీలించారు. ఈ పంట నమోదు, రైతులకు ఇవ్వాల్సిన రసీదులు గురించి పలు సూచనలిచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టముపై రైతుల ఫైనల్ లిస్ట్ పై సామాజిక తనిఖీ చేపట్టారు. వంతాటిపల్లి గ్రామంలోని బూసి రాజశేఖర రెడ్డి వరి పొలంలో ఎకరాకు 38 బస్తాల దిగుబడి నమోదు చేశారు. ప్రస్తుత మార్కెట్ ధరలు, కనీసం మద్దతు ధరలపై ఆరా తీయడం జరిగింది. అలాగే ఎస్. రాజంపేట గ్రామంలో ప్రస్తుత వరి పంట స్థితి గతులు తెలుసుకున్నారు. పార్ల వెంకట సుబ్బయ్య అనే రైతు వరి పొలంలో పొట్టకుల్లు ఆశించినట్లు గమనించారు. దీని నివారణకు ప్రోపికోన జోల్ ఒక లీటర్ నీటికి 1 మిల్లీ లీటర్ల చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రమైన సిద్ధవటంలో శ్రీ వేంకటేశ్వర పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అనే పురుగు మందులు దుకాణాన్ని తనిఖీ చేసి రిజిస్టర్, బిల్ బుక్స్, లైసెన్సు గడువు తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన సూచనలిచ్చారు. నాణ్యమైన పురుగు మందులను మాత్రమే అమ్మాలని రసీదులు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. గ్లై ఫో సేట్ అనే నిషేధిత కలుపు మందును విక్రయించరాదని, విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు తప్పని సరిగా రైతు సేవా కేంద్రంలో అన్ని రకాల సేవలు సక్రమంగా, సకాలములో అందించాలని రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు మేకల ప్రేమ్ కుమార్ కు సూచించారు.

# పౌరులు నైపుణ్యంలో ప్రతిభ కనబరచాలి



**చెన్నూరు - సూర్య వాస్తవం:** ప్రతిభగల ప్రతి పౌరుడు తన వృత్తి లో నైపుణ్యత కనపరచాలని అందుకు తగినటువంటి శిక్షణను ప్రభుత్వం అందించడమే కాకుండా వారికి ప్రోత్సాహం అందిస్తుందని అర్హత గల పౌరులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యవృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన నైపుణ్యగణన- 2024-2025లో భాగంగా మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీవో ఆధ్వర్యంలో స్థానిక సభా భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యం గల పౌరులు ఎంతమంది ఉన్నారు, ఎటువంటి నైపుణ్యం కలవారు ఉన్నారు, అనే విషయాలపై ఇటీవలే అమరావతి, విజయవాడలో పూర్తి చేశారన్నారు. అలాగే మండల స్థాయిలో పౌరులు ఎటువంటి విద్యార్హతలు కలిగి ఉన్నారో ,ప్రస్తుత ఉద్యోగస్థితి ,ఇతర స్థితి గతులు ఉన్నాయో తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే నైపుణ్యం గల వారి డేటాను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పౌరులకు మంచి ఉపయోగాలతో పాటు,మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు ,పనులలో వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. ఇందులో స్వతహాగా ఎవరికి వారే లాగిన్ అయ్యి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధే లక్ష్యం



**పామిడి– సూర్య వాస్తవం:** శనివారం రోజున గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుంతకల్లు ఇంచార్జ్ నారాయణ స్వామి ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణము నందు గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గత ప్రభుత్వం లో రోడ్లు ఎలా ఉన్నాయో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని ప్రజలు పడిన కష్టాలను చూసి చలించిపోయిన చంద్రబాబు నాయుడు ఐదు కోట్ల ఆంధ్రుల మేలుకొరకు మళ్లీ రోడ్ల మరమ్మతులు చేపట్టాలని దృఢ సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 860 కోట్లతో రహదారులు మరమ్మత్తులకు నిధులు కేటాయించి ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గుంతకల్లు నియోజకవర్గంకు ఏడు వర్కులకు గాను 51 కిలోమీటర్లు మంజూరైనవి అందుకు 54లక్షలు ఖర్చు పెడుతున్నామని, గుంతకల్లు కసాపురం రోడ్డు మద్దికెర రోడ్డు వరకు, పామిడి నుండి గుంతకల్లు,నీలూరు పామిడి రోడ్డు, గుత్తి నుండి కసాపురం వరకు, గుత్తి నుండి పత్తికొండ రోడ్డు, పామిడి నుండి వజ్రకరూరు రోడ్డు గుంతలు పూడ్చి రోడ్డు మరమ్మతు చేయడం కంపచెట్ల తొలగించడం కల్వర్టు నిర్మాణము, మరమ్మత్తులు చేయడం జరుగుతుందని గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జాబితాలో అర్హతల మేరకు పొందుపరచాలి



**అనంతపురం – సూర్య వాస్తవం:** జరుగుతున్న మున్సిపల్ టీచర్ల ప్రమోషన్ల ప్రక్రియలో భాగంగా సీనియారిటీ మరియు వేకెన్సీ లలో నెలకొన్న అసంబద్ధాలను తొలగించాలని ఎస్టీయు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు జిల్లా విద్యాశాఖ సూపరిండిటెంట్ ఆదినారాయణ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయు అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలకు, అనంతపురం నగరపాలక సంస్థ పనిచేయుచున్న ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాను విడివిడిగా విడుదల చేశారని, సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలను ఉపాధ్యాయులు ఇదివరకే సమర్పించడం జరిగిందని వాటిని పరిశీలించి అందరినీ సీనియార్టీ జాబితాలో వారి వారి అర్హతల మేరకు పొందుపరచాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నెల 2021 సంవత్సరం రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అనంతపురం వారు పదోన్నతులు చేతకడం జరిగినదని తర్వాత ఏర్పడిన ఖాళీలను రోస్టర్ ప్రకారం పదోన్నతుల ద్వారా బత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెలలో పదవి విరమణ చేయబోవు మరియు హెచ్ఎంలుగా పదోన్నతి పొందే వారి ఖాళీలను కూడా పరిగణలోకి తీసుకొని మున్సిపాలిటీల్లో ప్రమోషన్లు షెడ్యూల్ ప్రకారమే ఎలాంటి జాప్యం జరగకుండా నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం ఫోర్స్ లో ఉన్న జీవోల ప్రకారం పదోన్నతులు కల్పిస్తూ రాజేంద్ర నగరపాలక ఉన్నత పాఠశాల యందు గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ పోస్టును పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ కి రాసిన పోస్టులను, రోస్టర్ పాయింట్లను గతంలో ఆర్డీఎంఏ గారి వద్ద ఉన్న రికార్డులో సరిచూసుకోవాలని తెలిపారు. ఎస్ టి యు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు తర్వాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పురపాలక నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతులు ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీనియారిటీ జాబితాపై ఉన్న అభ్యంతరాలను పరిశీలించి పకడ్బందీగా పదోన్నతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన వారు పక్క జిల్లాకు బదిలీ అయిన వారిని సీనియారిటీ జాబితా నుండి తొలగించి అర్హులకు జాబితాలో పొందుపరచాలని తెలిపారు. అభ్యంతరాలను కూలంకుషంగా పరిశీలించిన మీదటనే తుది జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# టీడీపీ సభ్యత్వం కుటుంబ సభ్యులకు భరోసా




**హిందూపురం టౌన్ – సూర్య వాస్తవం:** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా సాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం టిడిపి కుటుంబ సభ్యులకు భరోసా కలిగిస్తుందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం హిందూపురం మున్సిపాలిటీ 32 వ వార్డ్ అహమద్ నగర్ లో జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు పాల్గొని సభ్యత్వం కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ లేని విధంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారని సభ్యత్వం తీసుకున్న వారికి ఎంతగానో లాభాలు ఉన్నాయన్నారు, జిల్లాలో పట్టణ ప్రాంతాలలో టిడిపి సభ్యత్వ కార్యక్రమం విస్తృతంగా సాగుతుందన్నారు టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి ఇటు పార్టీ పరంగా అటు ప్రభుత్వ పరంగా ఎంతగానో ఉపయోగలు ఉన్నాయన్నారు, సభ్యత్వం తీసుకున్నవారు ప్రమాదవశాత్తు మృతి చెందిన అట్టివారికి ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో పీ ఏ బాలాజీ, మాజీ కౌన్సిలర్ వెంకటేష్ వార్డు కౌన్సిలర్ బాబు ఎన్ బీ కే రాజు సాదిక్ ఐటీడీపీ అసెంబ్లీ అధ్యక్షులు నజీర్ అహమద్, పట్టణ ఐటీడీపీ అధ్యక్షులు శ్రీనివాస నాయుడు ఐటీడీపీ వార్డు ఇంచార్జి బీ రామకృష్ణ షబ్బీర్ అలీ అబు ఐటీడీపీ సభ్యులు సాదిక్ తిరుమలేష్ మంజు లోకేష్ శ్రీనివాస్ నవీన్ టీడీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై దాడులు



**రాయదుర్గం – సూర్య వాస్తవం:** రాయదుర్గం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో బెల్ట్ షాపులు అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తులపై శనివారం దాడులు నిర్వహించినట్లు రాయదుర్గం ఎక్సేంజ్ సిఐ సోమశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఆయత్తు పల్లి గ్రామంలో ద్విచక్ర వాహనంపై 82 కర్ణాటక మద్యం టెట్రా పాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకోగా, బొమ్మక్క పల్లి గ్రామంలో 84 కర్ణాటక టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ సోమశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ఎక్సైజ్ అధికారిని సిఐ అన్నపూర్ణ జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు శనివారం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ అన్నపూర్ణ, సోమశేఖర్లు మాట్లాడుతూ..... ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా పక్క రాష్ట్రం నుండి కర్ణాటక మద్యం తరలించిన, వ్యక్తులపై కఠిన చర్యలు చేపడతామని ఆమె హెచ్చరించారు. జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు రాయదుర్గం పట్టణంలోని పలు గ్రామాలలో బెల్ట్ షాపులపై, దాడులు నిర్వహించినట్లు వారు తెలిపారు. అక్రమంగా కర్ణాటక మద్యం తరలించిన వ్యక్తులను ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సమాచారం రావడంతో ఈ దాడులు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఎక్సైజ్ పాలసీ విరుద్ధంగా కర్ణాటక మద్యం అమ్మినా తరలించిన వారిపై ఉక్కు పాదం మోపుతామని వారు హెచ్చరించారు. ఇన్స్పెక్టర్ సోమశేఖర్ పాల్గొన్నారు.

# బాధితులకు కలెక్టర్ భరోసా



**అనంతపురం – సూర్య వాస్తవం:** సింగనమల మండల పరిధిలోని కొత్తపల్లి వద్దనున్న సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో ప్రమాదం జరిగి అస్వస్థత గురైన కార్మికులు అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, శనివారం చికిత్స పొందుతున్న బాధిత కార్మికులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, కార్మికులు భయపడాల్సిన అవసరం లేదు. చికిత్స గురించి ఎలాంటి ఆందోళన వద్దు.. యాజమాన్యం, ప్రభుత్వం నుంచి చికిత్సకు అయ్యే ఖర్చు భరించి ఉత్తమ చికిత్స అందిస్తామన్నరు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. బాధిత కార్మికుల కుటుంబ సభ్యులతో మాట్లాడి కార్మికులకు మెరుగైన చికిత్స అందిస్తామని భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా



**నార్పల– సూర్య వాస్తవం:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడప్, డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా ఈనెల 4వ తేదిన నార్పల స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గంగావతి తెలిపారు. అనంతపురం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.వి పోతప్ప రెడ్డి, నార్పల ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. డేవిడ్ సాజన్యంతో నిర్వహిస్తారాన్నరు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఇందులో హెచ్డిఎఫ్సి లైఫ్, హిల్ మై ఫ్యామిలీ హెల్త్ కేర్ వారు జాబ్ మేళా లో పాల్గొంటున్నారన్నారు. ఈ జాబు మేళా కు హాజరయ్యే వారు కనీస విద్యార్హత పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ ఫెయిల్,పాస్ అయిన 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు హాజరు కావచ్చుననితెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు కొరకు ఆదినారాయణ ఫోన్ నెంబర్ 9010039901కు సంప్రదించాలని వారు తెలిపారు.

## మండలానికి 11 పోషణ వాటికలు మంజూరు - సీడీపీవో భారతి



**నార్పల– సూర్య వాస్తవం:** నార్పల స్త్రీశిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు ఆధ్వర్యంలోని నార్పల మండలానికి 11 పోషణ వాటికలు మంజూరైనట్లు సిడిపిఓ భారతి తెలిపారు. నార్పల లోని సుల్తాన్ పేట అంగన్వాడి కేంద్రంలో పోషణ వాటిక నిర్మాణం పనులను ప్రారంభించడానికి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నార్పల సూర్య వాస్తవం పాత్రికేయునితో ఆమె మాట్లాడుతూ నార్పల స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు పరిధిలోని సాక్ష్యం అంగన్వాడీలు 16 మంజూరయ్యాయి అన్నారు. పుట్లూరు, యల్లనూరు మండలాలలో వీటి నిర్మాణం పనులు జరుగుతాయి అన్నారు. నార్పలలో 11 పోషణ వాటికలో నిర్మించడానికి ఉపాధి హామీ పథకం వారు నిధులు మంజూరు చేశారన్నారు. ఒక్కొక్క పోషణ వాటిక నిర్మాణాలు కు పదివేల రూపాయలు మంజూరయ్యాయి అన్నారు. అంతేకాకుండా మండలానికి 17 అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరయ్యాయి అన్నారు. అదేవిధంగా త్రాగునీటి సమస్య పరిష్కారాన్ని కూడా దశలవారయ్య నిధులు మంజూరు అవుతున్నాయని ఆమె తెలిపారు. ఆమె వెంట ఐసిడిఎస్ సూపర్వైజర్లు మధుమాలిని, సునాలని అంగన్వాడి కార్యకర్తలు శ్రీదేవి, రేణుక సహాయకురాలు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట



**పామిడి – సూర్య వాస్తవం:** శనివారం రోజున నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బోయవాండ్ల పల్లి గ్రామ సమీపంలో వాల్మీకి గుహల నందు శ్రీ శ్రీ మహర్షి వాల్మీకి (రథయాత్ర ) విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న పరమపూజ్య జగద్గురు వాల్మీకి ప్రసన్నానంద పూరి మహాస్వామిజి, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా, పొగాకు రామచంద్ర వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు



**అనంతపురం – సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి నాయకుడు తెలుగుదేశం పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి దాదు అనంతపురంలోని స్థానిక 42వ డివిజన్ పరిధిలో టిడిపి పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, డివిజన్ నాయకులు సంగా పవన్ కుమార్, కళ్యాణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.